విశాలాంధ్ర → విశాఖపట్నం → అనకాపల్లి → అల్లూరి సీతారామరాజు

మహిళా అభివృద్ధికి కృషి: కంబాల జోగులు

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్రంలో మహిళా అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గురువారం యస్.రాయవరంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరాలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రుణాలకు సంబంధించి నాలుగు దపాలుగా చెల్లింపులు చేశారన్నారు. కాగా కొందరు మహిళలు సభ జరుగుతుండగానే మధ్యలో వెళ్లడం జరిగింది. అనంతరం ఆసరా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, వైస్ ఎంపీపీలు బొలిశెట్టి గోవిందరావు, చోడిపల్లి అప్పన్న, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారద కుమారి, మాజీ జెడ్పీటీసీ కే.నీలందరావు, స్థానిక సర్పంచ్ భూపతి అప్పారావు, వైసీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల విద్యాసంస్థల నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేటలో తిరుమల విద్యాసంస్థల నూతన శాఖను ప్రారంభించారు. విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యను అందించాలని తిరుమల విద్యాసంస్థలను ప్రారంభించినట్లు తెలిపారు. పాయకరావుపేట శాఖలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎల్ కె జి నుంచి 9వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ యు.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అరకులోయ: ఈనెల 23 నుండి 25 వరకు విశాఖలో జరిగే ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయాలని గిరిజన మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హేమావతి, జిల్లా అధ్యక్షులు టి.కౌసల్య, ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యులు వి.విజయ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గిరిజన సంఘ కార్యాలయంలో

గురువారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో జాతీయ సమావేశాలకు విశాఖ వేదిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించినప్పుడే అణిచివేత అంతమవుతుందన్నారు. విశాఖలో జరుగుతున్న ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు సందర్భంగా అరకు లోయలో ఈనెల 27న జరిగే సమావేశంలో సెమినార్‌కు జాతీయ నాయకులు తపస్సీ, ప్రహరాజ్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో అరుకు మండల అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యవతి, శశికళ, అనంతగిరి మండలం అధ్యక్ష కార్యదర్శులు దేవుడమ్మ, కాసులమ్మ, డుంబ్రిగూడ అధ్యక్ష కార్యదర్శులు కుమారి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

కొండవీధి బ్రిడ్జి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం అవురువాడ వీర నారాయణం పంచాయతీ కొండవీధిపెద్ద, గొర్రెగెడ్డ గ్రామాలకు సంబంధించి కొండవీధిలో బ్రిడ్జి నిర్మాణ పనులు గురువారం ప్రారంభ మయ్యాయి. ఎంపీపీ తాళపురెడ్డి వెంకట రాజారావు మాట్లాడుతూ కోటి రూపాయల నిధులతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, సర్పంచ్ కిముడు మోద హైందవి గుప్తేశ్వరి, ఎంపీటీసీ చదల కృష్ణందొర, కిముడు త్రిమూర్తుల దొర పాల్గొన్నారు.

అమరవీరులకి ఘన నివాళి

విశాలాంధ్ర - ఆనందపురం: జమ్మూ కాశ్మీర్ పుల్వామా దాడిలో అమరులైన 40 మంది సీఆర్పీఎఫ్ వీరసైనికులకు భీమిలి జనసేన పార్టీ రూరల్ కార్యాలయంలో ఆనందపురం మండల కమిటీ నాయకులు ఆధ్వర్యంలో ఆనందపురం జంక్షన్‌లో కొవ్వొత్తుల ర్యాలీతో పాటు ఘన నివాళులు అర్పిం చారు. ఇన్‌చార్జ్ సందీప్ పాల్గొని వారి యొక్క త్యా గాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి మజ్జి శ్రీను, వార్డ్ అధ్యక్షులు శీను బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ఉపాధ్యక్షులు బాలు, జాన కృష్ణ, కార్యదర్శులు గోవిందు, ఆల్తిరాజు, నాయుడు, రాంపల్లి సురేష్, అప్పలరాజు, లోడగల సురేష్ పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణం

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలోని నాగాపురం రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఉదయం శాస్త్రోక్తంగా జరిగింది. యలమంచిలి శ్రీనివాస వెంకట రమణారావు, రాజరాజేశ్వరి దంపతుల చేతులమీదుగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. రూ.20 లక్షలకు పైబడి అంచనా ఖర్చుతో నూతన హంగులతో కొత్త దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులంతా ఏకమై ఈ బృహత్ కార్యక్రమానికి పూనుకున్నారు. సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు మాట్లాడుతూ దాతలు విరాళం ఇవ్వదలిచిన వారు 9492339941కు సంప్రదించాలన్నారు.

అప్సా రాష్ట్ర కార్యదర్శిగా సత్యనారాయణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఇటీవల తిరుపతిలో జరిగిన ఏ.పి. ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) రాష్ట్ర మహా సభలో విశాఖ జిల్లాకు చెందిన దిబ్బపాలెం బాపూజీ విద్యాలయం కరెస్పాండెంట్ మడిశర్ల సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ అప్సా సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువమంది సభ్యులను చేర్పించి, ప్రతీ సభ్యుని సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు సుందరాం, చంద్రశేఖర్, రాము, రవీంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు, సెక్రెటరీ సింహా చలం, రాష్ట్ర ఫైనాన్సియల్ కార్యదర్శి వి.భాస్కరరావు పాల్గొన్నారు.

నేటి స్పందన రద్దు

విశాలాంధ్ర - పాడేరు: ఈ నెల 16వ తేదీ శుక్రవారం పాడేరులో జరగనున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం కొన్ని పరిపాలనా పరమైన కారణాల వల్ల రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన కార్యక్రమానికి విజ్ఞప్తులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

గీతంలో అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం "సంయుక్త-24" గురువారం వివిధ విద్యా సంస్థల నుంచి హాజరైన విదేశీ విద్యార్థుల సమక్షంలో సందడిగా ప్రారంభమైంది. కాగా ఈ నెల 16వ తేదీ వరకు జరిగే ఈ యువజనో త్సవంలో క్రీడా పోటీలతో పాటు సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ దేశాల వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్ సహితం ఏర్పాటు చేసినట్లు గీతం అంతర్జాతీయ విద్యార్థుల అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి.కిషన్ తెలిపారు. కాగా యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులు గీతం ప్రాంగణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. తమ తమ దేశాల జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - విశాఖ: అఖిలభారత రవాణా బంద్, పారిశ్రామిక సమ్మెలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ భీమిలి జోన్ కమిటీలు పిలుపునిచ్చాయి. చిట్టివలస లేబర్ యూనియన్ కార్యాల యంలో గురువారం ఐక్య సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు కానూరి రాంబాబు, మోరా అప్పలరాజు, సీఐటీయూ కార్యదర్శి రవ్వా నర్సింగరావు, రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం వల్ల మోటారు వాహన డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. దేశాన్ని కాపాడుకోవడానికి రవాణా బంద్, పారిశ్రామిక సమ్మెలను జయప్రదం చేయాలని కోరారు.

గాజువాక : దేశ వ్యాప్త సమ్మెలో ఉక్కు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. శుక్రవారం జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఉక్కు కార్మిక వర్గం పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాల నేతలు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశాయి. గత 15 రోజులుగా కార్మిక సంఘాల నేతలు ఉక్కు కర్మాగారంతో పాటు ఉక్కు నగరం, ఉక్కు నిర్వాసిత కాలనీలలో సమ్మె ప్రచారాన్ని కొనసాగించాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టీల్ ప్లాంట్‌లోని అన్ని విభాగాలలో సెంట్రల్ స్టార్స్ కూడలిలో సమ్మె ప్రచారాన్ని ఉధృతం చేశాయి. సాయంత్రం 5 గంటలకు కోక్ ఓవెన్ విభాగం నుంచి ఉక్కు మెయిన్ గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉక్కు ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ ర్యాలీలో ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాల నేతలు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జే.అయోధ్య రాము, నీరుకొండ రామచంద్ర రావు, ఉక్కు ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.మసేఎన్ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి జె.రామకృష్ణ, కోశాధికారి కె.రాజ బాబు, నాయకులు నరేష్ కుమార్, తాండ్ర కనక రాజు, శివరామ కృష్ణ, డి.దేముడు, బి.ఎం.ఎల్.నాయుడు, ఎస్.మోహన్ బాబు, జి.ఆనంద్ పాల్గొన్నారు.

అనంతగిరి: దేశవ్యాప్త కార్మిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అన్నారు. గురువారం బొర్రా, డముకులో సీఐటీయూ ఆటో మోటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబి స్తుందని కార్మికులు ఐక్యంగా ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు, మండల కార్యదర్శి కిల్లో మోస్య, బొర్ర మోటర్ యూనియన్ ప్రెసిడెంట్ దుద్దు శ్యామ్, సెక్రటరీ కిల్లో భగవాన్, డముకు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శేంబి సుందర్రావు, నేగిల సుందర్రావు, దీసరి లక్ష్మణ్, విశాఖపట్నం మోటర్ యూనియన్ నాయకులు అర్జున్ పాల్గొన్నారు.

విశాఖ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. ఇసుకతోటలోని ఏఐటీయూసీ కార్యాల యంలో వాలడా జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైందని, ఈ కాలంలో కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలందరికీ తెలియజేయాలని కోరారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగిం చాలని అన్నారు. ఏఐటీయూసీతో 11 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఐటీయూసీ అధ్యక్షులు వాలడా జనార్ధన్, కార్యదర్శి గంట్రెడ్డి సతీష్, ఏ.రామారావు, డి.రమణ, సోమ నాయుడు, గంగు నాయుడు, వై.నాగరాజు, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - మల్కాపురం: ములగాడ గ్రామంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో లెర్నింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. సంస్థ లేడీస్ అసోసియేషన్ సభ్యులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, డీజీఎం హెచ్‌ఆర్ కే శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ ఎస్.వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ ఈహెచ్‌ఎస్ అధికారులు, ములగాడ గ్రామ పెద్దలు ధర్మాల వేణు గోపాల రెడ్డి, గురుబిల్లి రామ చంద్రరెడ్డి, పట్నాల నారాయణ రెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

యువత ఉపాధి కల్పనకు కృషి

- ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా

విశాలాంధ్ర - పరవాడ: సింహాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎన్టీపీసీ) ప్రభావిత ప్రాంత యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తుందని ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా అన్నారు. పరవాడ ఎకోనా హెూటల్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరవాడ ప్రాంతంలో ప్రభుత్వ రంగ ప్రాజెక్టు సింహాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం అని చెప్పారు. ఒక్కో బ్యాచ్‌లో 30 మంది విద్యార్థుల చొప్పున పోస్ట్ డిప్లమో ప్లాస్టిక్ టెక్నాలజీలో శిక్షణ పొందుతున్నారన్నారు. శిక్షణ అనంతరం బెంగళూ రులోని ప్రముఖ ప్లాస్టిక్ కంపెనీలో ఉపాధి కల్పిస్తున్నట్టు వివరించారు. దీపిక లేడీస్ క్లబ్ ద్వారా మహిళలకు బ్యుటిషయన్, టైలరింగ్ వంటి విభాగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన సింహాద్రి అధికారులు పాల్గొన్నారు.

రాఘవేంద్రరావుకి అభినందనలు

విశాలాంధ్ర - విశాఖ: ఎన్ఏఎఫ్ సీయూబీ డైరెక్టర్‌గా ఎన్నికైన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు చలసాని రాఘ వేంద్రరావుని సీపీఐ ఉత్తర నియోజకవర్గ ప్రతినిధి బృందం సభ్యులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉత్తర నియోజక వర్గం కార్యదర్శి పి.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణరావు, నియోజకవర్గ పార్టీ నాయకులు వి.నల్లయ్య, ఎ.ఆదినారాయణ, రవి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రహదారి భద్రత మాసోత్సవాలు



విశాలాంధ్ర - గోపాలపట్నం: రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక సింహాచలం డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ముగింపు సభ గురువారం నిర్వహిం చారు. డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ స్టాఫ్, ఆఫీస్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖులు మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానంకు చేర్చాలని తెలిపారు.

జేఈఈలో గిరిజన బాలికల సత్తా

విశాలాంధ్ర - పెదబయలు: 2024 జనవరి నెలలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ముంచంగిపుట్టు ఏకలవ్య (ఈఎంఆర్ఎస్) కళాశాల బాలికలు సత్తా చాటారు. జేఈఈ మెయిన్స్‌లో ముగ్గురు బాలికలు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించి తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం చాలా ఆనందంగా ఉందని ఏకలవ్య ప్రిన్సిపాల్ పి.కేశవరావు అన్నారు. తమ పాఠశాల నుంచి 13 మంది హాజరవ్వగా లకే ఉమామహేశ్వరి, కొర్ర అఖిల, జుంబు సౌజన్య అర్హత సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని అన్నారు.

ప్రమాద బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర - జి.మాడుగుల: చింతపల్లి మండలం మారుమూల గ్రామాలైన సంపంగిపుట్టు, వేమనపల్లి మధ్యలో జీపు అదుపుతప్పి బోల్తాపడ్డ ప్రమాద బాధితుల్లో ఒకరైన చింతపల్లి మండలం వంచుల దుర్గానికి చెందిన బోనంగి భవానిని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి గురువారం పరామర్శించారు. ఇటీవల హైవే నిర్మాణ పనుల్లో గాయపడ్డ కొర్ర చిట్టిబాబును కూడా పరామర్శించారు.

మిలాన్ ఏర్పాట్లు పక్కాగా జరగాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈ నెల 19 నుండి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా బీచ్ రోడ్ నందు నిర్వహించనున్న మిలాన్-2024 సందర్భంగా పలు శాఖల ఉన్నతాధికారులు కలిసి జరుగు ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించి, ఏర్పాట్లు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. మిలాన్-2024 సందర్భంగా పోలీసు, నేవీ, రెవెన్యూ, జి.వి.యం.సి, ఆర్ అండ్ బి ఇతర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులు బీచ్ రోడ్‌ను సందర్శించి, మిలాన్-2024 జరుగు ప్రాంతాన్ని, ప్రధాన స్టేజ్ ప్లాన్‌ను, మొత్తం బీచ్ రోడ్డు నందు ఏర్పాటు చేయనున్న భద్రతను, వీక్షకుల గ్యాలరీలను పరిశీలించారు. ఈ సందర్శనలో జాయింట్ సీపీ కే.ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సి.యం సాయి కాంత్ వర్మ, డి.సి.పి-1 (ఎల్ అండ్ ఓ) వి.ఎన్.మణికంత, డి.సి.పి-02 (ఎల్ అండ్ ఓ) యం.సత్తిబాబు పాల్గొన్నారు.

రేఖా.నెం.06/2024/సీ.అ తే.13.02.2024 ది.

మండల ప్రజా పరిషత్, యస్.రాయవరం వారపు సంత పాట ప్రకటన

అనకాపల్లి జిల్లా యస్.రాయవరం మండలం యస్.రాయవరం గ్రామమునకు చెందిన యస్.రాయవరం మండల ప్రజా పరిషత్ ఆధీనములో గల ప్రతి సోమవారము జరుగు వారపు సంత యందు 2024-2025 సంవత్సరమునకు ఆశీలు వసూలు హక్కు కల్పించుటకు తే 19-02-2024ది మధ్యాహ్నం 2.00 గంటలకు యస్.రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారిచే కాని లేక వారి అనుమతి పొందిన వారిచే కాని బహిరంగ వేలం నిర్వహించబడును.

సదరు వేలంపాటలో పాల్గొనదలిచిన వారు వేలం సమయమునకు నియమిత అధికారికి ఈ దిగువ పత్రములు అందజేయవలెను.

1. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, యస్.రాయవరం వారి పేరున నేషనలైజ్డ్ బ్యాంకులపై పొందిన రూ.10,000/- (పదివేలు రూపాయలు మాత్రమే) విలువ గల బ్యాంకు డ్రాఫ్ట్ మాత్రమే ధరావత్తు నిమిత్తం చెల్లించవలెను.
2. తహశీల్దార్ అధికారి హోదాకు తక్కువ గాని అధికారి నుండి పొందిన రూ.1,00,000/- (అక్షరములా ఒక లక్ష రూపాయలు మాత్రమే) విలువ తక్కువ కాకుండా పొందిన మోతుబారి సర్టిఫికెట్టు (సాల్వెన్సీ) ఒరిజినల్ దాఖలు చేయవలెను.
3. సదరు వేలం పాటను ఏ కారణము చేత అయిననూ రద్దు చేసే అధికారం ఈ దిగువ సంతకందారునకు కలదు. వేలం మరియు షరతులు వగైరా వివరములు కార్యాలయం పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.
4. వేలంపాటలో పాల్గొనుటకు పైన తెల్పిన అంశములు అందజేసి వారికి మాత్రమే వేలంపాట నిర్వహించు ప్రదేశములోకి ప్రవేశం కల్పించబడును.

స్థలము: యస్.రాయవరం,
తేది: 13.02.2024

మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, యస్.రాయవరం

దేశానికే ఆదర్శం వాలంటీర్ వ్యవస్థ

ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలోని వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, ఈ వ్యవస్థ రాష్ట్ర ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు చేకూరాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆకాంక్షించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుండి లాంఛనంగా ప్రారంభించగా, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కె.కె.రాజు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 10,817 మంది వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర బిరుదలతో సన్మానించు కోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం 32 మందికి సేవా వజ్ర, 115 మందికి సేవా రత్న, 10,670 మంది వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను ప్రకటించి నగదు పారితోషికం, పతకం, ధృవీకరణ పత్రం, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, నెడ్ క్యాప్ మాజీ చైర్మన్ కె.కె.రాజు, డెప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్, జివిఎంసి కమిషనర్ సీఎం.సాయి కాంత్ వర్మ, అడిషనల్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.A. No. 1362/2019 IN E.P. 138/2014

Between:
Smt. Guruv Thara, and 2 others ...Petitioners And:
1. Nimmakayala Nageswara Rao respondent ...Decree Holder/18
2. Kalapaka Rama Koteswara Rao Respondent ...Judgment Debtor/2

NOTICE

TO
JDR/2nd Respondent) Kalapaka Rama Koteswara Rao s/o K.Bose resident of D.No.39-22-34/2, VUDA Colony, Madhavadhara, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed a claim petition E.A. No. 1362/2019 in above EP against you and the other respondent. As per the docket order of the Honorable Court on 09-02-2024, the petitioner is hereby serving notice upon you by way of a paper publication. The matter is posted to 01-03-2024 for your appearance in person or through your advocate failing which the petition will be heard and decided upon in your absence.

B.A. RAJA RAO
ADVOCATE, VISAKHAPATNAM
PH: +9190009 01170

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.A.1363/2019 IN E.P. 138/2014

Between:
Smt. Guruv Thara, and 2 others ...Petitioners
And:
1. Nimmakayala Nageswara Rao respondent ...Decree Holder/15
2. Kalapaka Rama Koteswara Rao Respondent ...Judgment Debtor/2nd

TO

NOTICE

(JDR/2nd Respondent) Kalapaka Rama Koteswara Rao s/o K.Bose resident of D.No.39-22-34/2, VUDA Colony, Madhavadhara, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed a stay petition E.A. No. 1363/2019 in above EP against you and the other respondent. As per the docket order of the Honorable Court on 09-02-2024, the petitioner is hereby serving notice upon you by way of a paper publication. The matter is posted to 01-03-2024 for your appearance in person or through your advocate failing which the petition will be heard and decided upon in your absence.

B.A. RAJA RAO
ADVOCATE, VISAKHAPATNAM
PH: +9190009 01170

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.P. 138/2014, E.A.1368/2019

Between:
Smt. D. Nagamani and 10 others represented by their agent and power of attorney holder Sri. Udaya Bhanu Associates represented by its Managing Partner Sri Katari Rama Rao. ...Petitioner
And:
1. Nimmakayala Nageswara Rao respondent ...Decree Holder/1
2. Kalapaka Rama Koteswara Rao Respondent ...Judgment Debtor/2nd
TO

NOTICE

(JDR/2nd Respondent) Kalapaka Rama Koteswara Rao s/o K.Bose resident of D.No.39-22-34/2, VUDA Colony, Madhavadhara, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed a stay petition E.A. No. 1368/2019 in above EP against you and the other respondent. As per the docket order of the Honorable Court on 9-02-2024, the petitioner is hereby serving notice upon you by way of a paper publication. The matter is posted to 01-03-2024 for your appearance in person or through your advocate failing which the petition will be heard and decided upon in your absence.

VYDYULA RAVINDRA PRASAD
VENKATA SAKETH ROY VYDYULA
ADVOCATES, VISAKHAPATNAM

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.P. 138/2014, E.A.1365/2019

Between:
Smt. D.Nagamani and 10 others represented by their agent and power of attorney holder Sri. Udaya Bhanu Associates represented by its Managing Partner Sri Katari Rama Rao. ...Petitioner
And:
1. Nimmakayala Nageswara Rao respondent ...Decree Holder/1
2. Kalapaka Rama Koteswara Rao Respondent ...Judgment Debtor/2nd
TO

NOTICE

(JDR/2 Respondent) Kalapaka Rama Koteswara Rao s/o K.Bose resident of D.No.39-22- 34/2, VUDA Colony, Madhavadhara, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed a petition E.A. No. 1365/2019 in above EP against you and the other respondent. As per the docket order of the Honorable Court on 09-02-2024, the petitioner is hereby serving notice upon you by way of a paper publication. The matter is posted to 01-03-2024 for your appearance in person or through your advocate failing which the petition will be heard and decided upon in your absence.

VYDYULA RAVINDRA PRASAD
VENKATA SAKETH ROY VYDYULA
ADVOCATES, VISAKHAPATNAM

IN THE HONORABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

E.P. 138/2014, E.A.1367/2019

Between:
Smt. D. Nagamani and 10 others represented by their agent and power of attorney holder Sri. Udaya Bhanu Associates represented by its Managing Partner Sri Katari Rama Rao. ...Petitioner
And:
1. Nimmakayala Nageswara Rao respondent ...Decree Holder/1
2. Kalapaka Rama Koteswara Rao Respondent ...Judgment Debtor/2nd
TO

NOTICE

(JDR/2nd Respondent) Kalapaka Rama Koteswara Rao s/o K.Bose resident of D.No.39-22-34/2, VUDA Co lony, Madhavadhara, Visakhapatnam.

Please take notice that the above named petitioner has filed a claim petition E.A. No. 1367/2019 in above EP against you and the other respondent. As per the docket order of the Honorable Court on 9-02-2024, the petitioner is hereby serving notice upon you by way of a paper publication. The matter is posted to 1-03-2024 for your appearance in person or through your advocate failing which the petition will be heard and decided upon in your absence.

VYDYULA RAVINDRA PRASAD
VENKATA SAKETH ROY VYDYULA
ADVOCATES, VISAKHAPATNAM

గ్రంథాలయాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం

ఐసిడిఎస్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాళ్లతో పాటు పలు శాఖల అధికారులు, బూర్జ ఎంపీటీసీ మజ్జి హరి, నాయ కులు విద్యార్థులు తెలుపుతూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు, ట్రైలర్ వెల్ఫేర్ జేఈ కె.ధృవకు మార్, వెటర్నరీ డాక్టర్ కె.చరణ్, గ్రంథాలయ అధికారిణి మానస, ఏ టి డబ్ల్యూ ఓ రజిని, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచం ద్రమణి దేవి,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హుకుంపేట: ప్రస్తుత పోటీ పరీక్షలకు దీటుగా గ్రంథాలయాలలో డిజిటల్ తరగతుల పరిజ్ఞానం ద్వారా యువత అపారమైన మేధాశక్తి పొందవచ్చునని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని నీతి అయోగ్ స్వచ్ఛంధ సంస్థ నిధులు రూ.5.50ల క్షలతో అభివృద్ధి పనులు చేపట్టి వి ద్యార్థుల కోసం డిజిటల్ తరగతుల ను ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్ర మానికి కలెక్టర్ ముఖ్యతిథిగా పాల్గొ ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయా లను ఆదునికంగా మార్చి డిజిటల్ తరగతులు ఎన్నోరకాల పోటీ పరీ క్షల కోసం పుస్తకాలు అందుబాటు లో ఉన్నా యని తెలిపారు. నేటివి ద్యార్థులు ఈ తరగతులు విని యో గించుకోవాలని యువకులు పోటీ పరీక్షల కోసం సిద్ధం కావాలని ఆయ న కోరారు.కలెక్టర్ సుమీత్ కుమా ర్ బదిలీపై వెళ్లటంతో స్థానిక పాత్రికే యులబృందం సభ్యులు కలెక్టర్ కు దుస్సాల్వతో ఘనంగా సన్మానం చేశారు. ఎంపీడీవో స్టాప్, ట్రైబల్ వెల్ఫేర్,

ఉపాధి హామీ సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - పెదబయలు: మండలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. పెదబయలు మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయం ఆవరణలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో భాగంగా జిల్లా విజిలెన్స్ సిబ్బంది తనిఖీలు జనవరి 20 నుండి ఫిబ్రవరి 14 వరకు పంచాయతీ కేంద్రాలలో తనికి నిర్వహించి పంచాయతీ ప్రజావేదికలలో గ్రామాల సభలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావేదికలో మంజూరైన మొత్తం సొమ్ము 23 కోట్ల 75 లక్షల 57 వేల620 రూపాయలు, పనులు నిర్వహించిన వాటిలో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఎస్ఎంఐ నాలుగు శాఖల ద్వారా 946, పనులు చేపట్టి 16 కోట్ల 12 లక్షల 95 వేల 301 రూపాయి వేతన రూపంలో చెల్లించామని తెలిపారు, వస్తువు రూపంలో కొనుగోలు చేసిన మొత్తం, ఏడు

కోట్ల 62 లక్షల57 వేల 319 రూపాయలు గాను చెల్లించామని తెలిపారు మండలంలో 23 గ్రామపంచాయతీలలో 1-4-2022 నుండి31-3-2023 ఆర్థిక సంవత్సరో గాను జరిగిన ఉపాధి హామీ పనులపై ఉపాధి హామీ పీడీ శివయ్య ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీలు కోర్ర రాజు బాబు, పాంగి సోనే, ఏపిడి గిరిబాబు, డి వివో సిహెచ్ నిర్మల దేవి, ఏ డీ వో వెంకటేశ్వరరావు,ఎంపీడీవో, విగ్గిన్స్, ఏపీఓలు అప్పలనాయుడు , మూర్తి ఈసీలు టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ తూర్పులో రాజకీయం రసవత్తరం..

ఒకటైన పాత ప్రత్యర్థులు వెలగపూడి, వంశీకృష్ణ ఎంవివి సత్యనారాయణ ఓటమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ తూర్పులో రాజకీయం రసవత్తరంగా మారబోతుంది. ఒకప్పుడు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వంశీకృష్ణ - వెలగపూడి కలయికతో విశాఖ తూర్పులో వెలగపూడి గెలుపుకు తిరుగులేదని ఇరు పార్టీల నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి విశాఖ తూర్పు అభ్యర్థిగా ఎంపీ గా ఉన్న ఎంవివి సత్యనారాయణ ఓటమి కోసం పాత ప్రత్యర్థులు ఒకటైన వేళ వైసీపీ క్యాడర్ లో వణుకు మొదలైంది. నగరంలోని జనసేన అర్బన్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఇంటికి గురువారం తూర్పు టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వచ్చి కొద్దిసేపు భేటీ కావడం చర్చనీయాంశమైంది. వంశీకృష్ణ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నాక విశాఖలోని టీడీపీ-జనసేన పార్టీల మధ్య అనేక బలపడ్డాయి. ఈ సందర్భంగా జనసేన అర్బన్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ వెలగపూడి తన వద్దకు రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో తామిద్దరం ప్రత్యర్థులుగా పోటీ చేశామని, వచ్చే ఎన్నికల్లో వెలగపూడి గెలుపు కోసం సంపూర్ణ మద్దతు ఉంటుందని వంశీకృష్ణ ప్రకటించారు. జనసేన-టీడీపీ కూటమే ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయే వ్యక్తి ఎంవీవీ సత్యనారాయణ అని జోష్యం చెప్పారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబును, తనను, వెలగపూడిని అభిమానించే వాళ్ళు ఎంవివికి ఓటు వేయకండి అని పిలుపునిచ్చారు. ఎంవివి వెంచర్ల లో ఫ్లాట్లు కొనేవాళ్లు ఆలోచించుకొని కొనుగోలు చేసుకోవాలని, మరి కొద్ది రోజుల్లో టిడిపి - జనసేన ప్రభుత్వం వస్తుందని, ఎంవీవీ దోచుకున్న సైట్లు స్థలాలు లిస్ట్ అంత బయటకు తీస్తాం అన్నారు. ఎంవీవీ కబ్జాలపైనే చట్టం పనిచేస్తుందన్నారు. ఎం వి వి, వీసీ ప్రసాద్ రెడ్డి ల వల్లే వైసీపీ పార్టీ నుంచి బయటికి వచ్చానని, ఎంవీవీ ని ఓడించడమే నా లక్ష్యం అన్నారు. వ్యక్తిగతంగా వెళ్తే నీ చరిత్ర బయట పెడతా నీ బాదితుల లిస్టు మొత్తం నా దగ్గర ఉందని వంశీకృష్ణ హెచ్చరిం చారు. నీ పతనం ప్రారంభమైందని, ఏ దేవుడు కూడా నిన్ను రక్షించ లేడన్నారు. నీలాగా ఎవరు ఆస్తులు దోచుకోవడం నాకు తెలియదన్నారు. నన్ను కార్పొరేటర్ గా పోటీ చేయించి మేయర్ పదవి లేకుండా చేశారన్నారు.

త్వరలో ఎంపీ ఎంవివి అక్రమాలు బయటపెడతా : వెలగపూడి..

ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అనేక భూ కుంభకోణాలకు పాల్పడ్డారని , ఎంపీ పదవిని అడ్డం పెట్టుకొని విశాఖలో విలువైన ప్రభుత్వ భూములను కాజ్ చేశారని, ఎంవీవీ కుంభ కోణాలపై తమ వద్ద అధారాలున్నాయని, అవన్నీ త్వర లోనే బయట పెడతామని వెలగపూడి స్పష్టం చేశారు.

చోరీ నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - మల్కాపురం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (విశాఖ రిఫైనరీ)లో సుమారు రూ.కోటి విలువైన ఎక్సెంజర్ ట్యూబ్ సేప్పు చోరీ చేసిన 9 మంది నిందుతులను మల్కాపురం పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం మల్కాపురం పోలీస్టేష న్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోన్-2 డిసిపి మొకా సత్తిబాబు తెలిపిన వివరాలు. ప్రకారం జనవరి 29వ తేదీన హెచ్‌పిసియల్ యాడ్ లో ఉన్న రూ.కోటి విలువైన ఎక్సేంజర్ ట్యూబ్ సేప్పు సంస్థలో పనిచేస్తున్న సి ఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పిల్లి ప్రశాంత్ సహకారంతో సేప్ కొట్టు యజమాని పిల్లి శివకుమార్ దొంగతనంగా ఒక వ్యాన్ ద్వారా బయటకు తరలించారు. అక దనుంచి నకిలీ డాక్యుమెంట్సు ద్వారా హైదారాబాద్ కు చెందిన గామా ద్వారా ముంబాయిలో ఉన్న గులాం రసూల్ కి రూ.83 లక్షలకు అమ్మెసారు. ఈ ఘటనపై హెచ్పిసియల్ సంస్థ అధికారి ధీర్ వీర్ విక్రమ్ సింగ్ చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఈ ఘటనలో సంబంధం ఉన్న 9మంది నిందుతులు సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పిల్లి ప్రశాంత్, తుక్కువ్యాపారి పిల్లి శివకుమార్, రత్నాల లోకేష్, దింగి వాయునందర్రెడ్డి, యలమంచిలి పెంటారావు, క్రేన్ అపరేటర్ యశ్వంత్ కుమార్, లారీ డ్రైవర్ జితేందర్ పర్మద్ లను, ఫేక్ డాక్యుమెంట్స్ చేసిన కపిలే శ్యామ్ చెత్రి ఆగర్వాల్, శ్రీ జ్యూవెలర్స్ షాపు యజమాని బండారు రాజ కుమార్ అరెస్టు చేసినట్లు తెలిపారు. చోరీ సొత్తును 90శాతం రూ.77లక్షల 13వేలును రికవరీ చేసామని, ఇందులో రూ.55 లక్షలను శ్రీ జ్యూవెలర్స్ షాపు యజమాని బండారు రాజ్కుమార్, పూర్ణమార్కేట్కు చెందిన చిట్టిబోయిన రాముల ద్వారా బదిలీ చేయడం అయిందని, మిగిలిన రూ. 20 లక్షలు బ్యాంక్ ద్వారా, క్యాష్ ద్వారా ఆగర్వాల్ నుంచి తీసుకొవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రికవరీ సొమ్ముతో పాటు ఒక లారీ, ఒక క్రేను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. మరింత లోతుగా దర్యాప్తు చేపడుతున్నామని, ఈ కేసుకు సంబంధించినవారు ఎంతటివారినైన ఉపేక్షించేది లేదని డిసిపి మొకా సత్తిబాబు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో హర్బర్ ఏసీపీ మోజేస్ పాల్, మల్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, ఎస్సై దేవుడమ్మ, సి బ్బంది శ్రీహరి, సతీష్, అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

సమత హాస్టల్‌ను సందర్శించిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థుల వసతిగృహం సమత హాస్టల్ ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ గురువారం మధ్యాహ్నం సందర్శించారు. భోజన సమయంలో హాస్టల్ మెస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి, తగిన సూచనలు చేసారు. హాస్టల్ చీఫ్ వార్డెన్, వార్డెన్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ జి. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వరూపానంద ఆశీస్సులందుకున్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ శారదాపీఠం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పీఠంలో శారదాంబకు ప్రత్యేక పూజాదికాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. మరోవైపు పలువురు ప్రముఖులు శారదాపీఠాన్ని సందర్శించి పీఠాధిపతి ఆశీస్సులందుకున్నారు. గురువారం ఉదయం వైసిపి నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ, కిరణ్, అప్పలరాజు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ పట్నాయక్ తదితరులు పీఠాన్ని సందర్శించి స్వరూపానందస్వామి ఆశీస్సులు అందుకున్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలో ఆర్.శివరాంపురం గ్రామంలో చందక ఈశ్వరరావు (25) ఆన్లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టడం వల్ల 10% ఇతరుల వల్ల 90% బాధలు పడి అవి తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మొదటిసారి ఆన్లైన్ గేమ్ కోసం చేసిన అప్పులు తీర్చేసారని మళ్ళీ రెండోసారి చేసిన అప్పులను చెప్పలేక తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నానని పిన్నమ్మ అకారణంగా మా కుటుంబ సభ్యుల అందరి పైన లేనిపోని కేసులు బనాయించి కోర్టుకు తిప్పించిందన్న కారణం చేత మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపారు.

"ఆసమ్ న్యూ కార్ డెలివరీ సొల్యూషన్ ప్రారంభించిన టీకేఎం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కస్టమర్-ఫస్ట్ అప్రోచ్' పట్ల తమ నిబద్ధతకు అనుగుణంగా మరియు విలువ ఆధారిత సేవల ద్వారా అద్భుతమైన కొనుగోలు అనుభవాన్ని సృష్టించటం లో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రైవేట్ లిమిటెడ్ (టొయోటా కిర్లోస్కర్ మోటర్/ టికెఎం) తమ "ఆసమ్ న్యూ కార్ డెలివరీ సొల్యూషన్"ను ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. టికెఎం యొక్క అధీకృత డీలర్లు వారి విక్రయ ప్రక్రియలో భాగంగా దీనిని అమలు చేయబోతున్నారు. డీలర్ సిబ్బంది కొత్త కార్లను డెలివరీ చేసే ప్రదేశానికి డ్రైవింగ్ చేయడాన్ని తొలగించడం ద్వారా డెలివరీ టచ్‌పాయింట్‌ల వరకు వాహన లాజిస్టిక్ సేవలను విస్తరించడం కొత్త కార్యక్రమ లక్ష్యమని టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ ఉపాధ్యక్షులు శబరి మనోహర్ అన్నారు.

కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)ను ప్రారంభించిన యూనియన్ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యూనియన్ మ్యూచువల్ ఫండ్‌కు ఇన్వెస్ట్ మెంట్ మేనేజర్ యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (యూనియన్ ఏ ఎం సీ), వ్యాపార చక్రాల ఆధారిత పెట్టుబడి థీమ్‌ను అనుసరించి ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్ యూనియన్ బిజినెస్ సైకిల్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పథకం ఎన్ ఎఫ్ ఓ 2024 ఫిబ్రవరి 13న ప్రారంభమవుతుంది, 2024 ఫిబ్రవరి 27న ముగుస్తుంది. యూనియన్ ఏ ఎం సీ లో ఈక్విటీకి కో-హెడ్స్ అయిన సంజయ్ బెంబాల్కర్, హార్దిక్ బోరా అనే ఇద్దరు సహ-ఫండ్ మేనేజర్లు ఈ పథకాన్ని నిర్వహిస్తారు. ఈ చక్రీయత, వివిధ స్థాయిల తరచు దనం, వ్యాప్తితో ఉన్నప్పటికీ, పెట్టుబడి అవకాశాలకు దారితీసే రంగాలలో మెరుగైన పనితీరుకు లేదా పని తీరు తక్కువగా ఉండేందుకు దారి తీస్తాయని యూనియన్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్ మెంట్ ఆఫీసర్ హర్షద్ పట్వర్ధన్ తెలిపారు.

అమెజాన్ ప్రొపెల్ స్టార్టప్ యాక్సిలరేటర్ సీజన్ 3 విజేతల ప్రకటన

విశాలాంధ్ర -విశాఖ సిటీ: అమెజాన్ ఇండియా ఈరోజు మిరానా టాయ్స్, అవిమీ హెర్బల్, పెర్ఫోరాని అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొపెల్ స్టార్ట్ అప్ యాక్సిలరేటర్ (ప్రొపెల్ యాక్సిలరేటర్) సీజన్ 3 విజేతలుగా ప్రకటించింది. విజేతలు అమెజాన్ నుండి గ్రాంట్ గా డాలర్ 100 కే పొందారు. మిరానా టాయ్స్, యాప్-నియంత్రిత ఆగ్మెంటెడ్ రియాలిటీ గేమ్‌ల ద్వారా డిజిటల్ మరియు ఫిజికల్ ప్లేని మిళితం చేస్తుంది మరియు వినూత్నమైన స్మార్ట్ టాయ్‌ల శ్రేణిని అందిస్తుంది. అవిమీ హెర్బల్, 85 ఏళ్ల రాధా కృష్ణ చౌదరి, ఉరఫ్ నానాజీచే స్థాపించబడింది. ఇది ఆయుర్వేదంలో పాతుకుపోయిన హెయిర్ కేర్ సొల్యూషన్ బ్రాండ్, ఇది రోజువారీ జుట్టు సమస్యలకు సమర్థవంతమైన, శతాబ్దాల నాటి నివారణలను అందిస్తోంది. పెర్ఫోరా శుభ్రమైన పదార్థాలు మరియు మంచి డిజైన్‌తో రోజువారీ నోటి సంరక్షణను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సోంటియము 33/11 కె వి మరమ్మత్తులు నిమిత్తం ఆనందపురం మండలంలో కనామాం, అయ్యవారి కణమాం, గొల్లల కనమాం, యూతకనమాం, గోరింట ,ఎర్ర వాని పాలెం, కోలవానిపాలెం, భీమన్న దొరపాలెం ,రామవరం, తదితరు ప్రాంతాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏ ఈ సురేష్ కుమార్ తెలిపారు.

సైన్స్ ప్రాజెక్టులో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.జి.బి.వి.పాఠశాల

విశాలాంధ్ర - నక్కపల్లి: జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రాజెక్టులలో నక్కపల్లి కె.జి.బి.వి. పాఠశాల విద్యార్థులు భవ్యశ్రీ, రేణుక, భాను, గాయత్రిలు రూపకల్పన చేసిన సైన్స్ ప్రాజెక్టును రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని స్థానిక మండల విద్యా శాఖాధికారి కె.నరేష్ తెలియజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు స్వర్ణలత, విజయ లు చిన్నారులకు సూచనలనందించి ఈ ప్రోజెక్టులను చేయించారు. మానవవనరులు లేకుండా పెట్రోల్ బంక్ నడపడంలి అనే అంశంపై ఈ ప్రోజెక్టు ఎంపిక అయిందని అన్నారు. ఈ చిన్నారులను జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ, ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు తదితరులు అభినందిస్తూ జ్ఞాపికలను,ప్రశంసా పత్రములను అందించారు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ ప్రోజెక్టు పోటీలకు వీరు హాజరుకానున్నారని ప్రిన్సిపాల్ సలీమ్, వైస్ ప్రిన్సిపాల్ వి.నాగలక్ష్మి లు తెలియజేశారు.

రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయతీలో వర్తండపాడు నుంచి రష్యాగూడ జంక్షన్ వరకు రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు గొల్లూరి సోదును మాట్లాడుతూ వర్తండు నుంచి రష్యాగూడ వరకు గుత్తేదారులు మెటల్ రోడ్డు వేసి గ్రావెల్ మట్టి వేసి మొక్కుబడిగా రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. రోలింగితో తొక్కించకపోవడం వల్ల రోడ్డు గుంతలు గుంతలుగా మారిందన్నారు. దీంతో ప్రయాణం చేయాలంటే అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. అలాగే మంచినీటి సమస్య కూడా ఉందని సంబంధిత పంచాయతీ సర్పంచ్, అధికారులని మా యొక్క మొర వినిపించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని, అలాగే మంచినీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

పాదయాత్రలో పాల్గొన్న జనసేన నాయకులు

విశాలాంధ్ర - వి.మాడుగుల: దేవరాపల్లి మండలం మామిడిపల్లి గ్రామంలో మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మాడుగుల టిడిపి ఇన్‌చార్జ్ పివిజి.కుమార్‌లు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. వీరి పాదయాత్రకు సంఘీభావంగా మాడుగుల మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, సీనియర్ నాయకులు గుమ్మాల నానాజీ కలిశారు. రానున్న

ఎన్నికల్లో ఉమ్మడి టిడిపి జనసేన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి టిడిపి పార్టీ అధ్యక్షులు చిటిమరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌కై తెలగజాతి పాదయాత్ర

విశాలాంధ్ర - ఆనందపురం: ఉత్తరాంధ్ర తెలగజాతి ఆత్మగౌరవ యాత్ర పల్లంట్ల వెంకట రామారావు చేపడుతున్న ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు పాదయాత్రలో భాగంగా గురువారం ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామం లో తెలగా దొరల సంక్షేమ సంఘం నాయకులు తెలగ కుల సభ్యులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అలాగే భీమిలి శాసనసభ్యులు అవంతి జనసేన ఇంచార్జ్ సందీప్ పివిఆర్ కి సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో సుమారు 500 మంది పెద్దిపాలెం వెల్లంకి గ్రామాల ప్రజలు తరవున భోజనం ఏర్పాటు చేశారని తెలగా సోదరులు తెలిపారు. ఈ పాదయాత్రలో స్వామి, కూరాకుల వెంకటేష్ ,మురళి, నక్క శ్రీధర్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

విశాలాంధ్ర - హుకుంపేట: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిపి కూడా రాజుబాబు అన్నారు. గురువారం మండలంలోని పెదగరువు ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనంలో మెను పాటించక పోవడం, నాణ్యమైన భోజనాన్ని అందించకపోవడంతో ఆయన పాఠశాల వార్డెన్, హెచ్ఎంలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మెను సక్రమంగా అమ లు చేయలని లేదంటే సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాల కోసం ఆంధ్ర రాష్ట్రాన్ని నాశనం చేశారు

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర నాయకులు సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం అన్వేషించాలి స్వార్థ రాజకీయాలతో రాష్ట్రాన్ని అప్పులు వలయంలో ముంచారనీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. భీమిలి నియోజకవర్గం దోచుకున్న వైసిపి ,టిడిపి పార్టీలను తరిమికొట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తాళ్లవలసలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికేతర లను భీమిలి నియోజకవర్గంలో నిలిపి దోపిడీకి అంకురార్పణ చేశారన్నారు. ఈ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయా పార్టీల నాయకులు తమ ఆస్తులను కాపాడుకోవడానికి చూశారు తప్ప నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించలేదని అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంతో పాటు భీమిలి నియోజకవర్గం వర్గాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశారని ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీకి పగ్గాలు చేపట్టిన వైయస్ షర్మిల రాకతో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక అభ్యర్థులకే అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం గెలిపించు కోవడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం అభ్యర్థి ఏవివి వర్మ రాజు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు జి గోవిందరాజు, ఇతర నాయకులు సాయికుమార్, గౌతం మల్లారెడ్డి, కే మూర్తి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ - మల్కాపురం: వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావును గురువారం ఓ బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. పాటి మేధ సత్తిరాజు అనే వ్యక్తి 60వ వార్డు అశోక్ నగర్‌లో నివాసం ఉంటూ కోరమండల్ కంపెనీలో ఒప్పంద కార్మికుడిగా కాంట్రాక్టర్ వద్ద పనులు నిర్వర్తించేవాడు. గత సంవత్సరం తన విధుల్లో భాగంగా పనులు నిర్వర్తిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కిందకు జారి పడిపో వడంతో తలకు పెద్ద గాయం తగలడంతో ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు వెంటనే కంపెనీ యాజమాన్యం ఆసుపత్రిలో తరలించి చికిత్స చేయడం జరిగింది. చికిత్స అనంతరం బాధితుడు సత్తిరాజుకు ఎడమ చేయి పక్షవాతం నోరు మాటలు రాక పడిపోవడం తో పాటు ఒక కన్ను కూడా పూర్తిగా దెబ్బతిని చూడలేని పరిస్థితిలో ఉండగా అదే సమయంలో కోరమండల్ యాజమాన్యం సత్తిరాజుకు అతి తక్కువ నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం జరిగిందని ప్రతినెల పింఛన్ కూడా ఇస్తానని కోరమండల్ యాజమాన్యం ఒప్పుకుందని సంవత్సరం కావచ్చిన కానీ ఇంతవరకు పింఛన్ ఇవ్వకపోగా కనీసం అర్హత తగ్గ ఉద్యోగ భద్రత కూడా కల్పించలేదని తన కుటుంబం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు తో సతమతమవుతున్నామని బాధిత కుటుంబ సభ్యులు సరగడం పత్నీ రావుకు తమ ఆవేదనను తెలియజేశారు. దీనికి సరగడం పత్నీరావు సానుకూలంగా స్పందిస్తూ కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి తగు న్యాయం చేస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇస్తూ గతంలో జరిగిన ఎల్జి పాలిమర్స్ లో మరణించిన వారికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటి రూపాయలు ప్రకటించారని ఈరోజు ఆ కుటుంబాలు ఎంతో ఆర్థికంగా స్థిరపడ్డారని అదేవిధంగా హెచ్పీసీఎల్ కోరమండల్ ఆలూ ఫ్లోరైడ్ తదితర యాజమాన్యాలు బాధితులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని అలాకానిపక్షంలో స్థానిక నిరుద్యోగ యువత వైపు నిలిచి నిరాహార దీక్షకు దిగుతాననిఅన్నారు.

వైసీపీ పార్టీకి ముఖ్య నేతలు రాజీనామా

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో మద్ది గ్రామానికి చెందిన కాళ్ల నగేష్ కుమార్, మాజీ ఎంపీపీ కాళ్ళ పద్మ, మద్ది మాజీ సర్పంచ్ కాల సత్యవతి వైసీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు గురువారం తన నివాసంలో ప్రత్యేక విలేకరుల సమావేశంలో తెలిపారు. మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాల్ నగేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2020 ఆగస్టు 6న అనివార్య కారణాలవల్ల నేను నా భార్య పద్మ నా తల్లి సత్యవతి స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న సమయంలో వైసీపీ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. అయితే అప్పటినుంచి ఇప్పటివరకు నాకు గాని నా వర్గానికి గాని వైసీపీ పార్టీ నాయకులు ఎటువంటి సహాయ సహకారాలు అందినవ్వలేదని ఆయన అన్నారు. అయితే విషయాన్ని వైసిపి పార్టీ అధినేతలకు తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదని ఆయన విమర్శించారు. మరలా తెలుగుదేశంలో పార్టీలకు వస్తారని కొంతమంది అడిగిన పశ్నలకు ఆయన నా వెనకాల కొంత మార్గం ఉంది ఆ వర్గాన్ని తో చర్చించి వారితో సమీక్షించి ఏ పార్టీలోకి వెళ్లాలని నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయానికి రాజీనామా పత్రాలను అందజేస్తామన్నారు.

వైభవంగా షిరిడి సాయి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల కేంద్రం ఎస్.రాయవరంలో శిరిడి సాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తులు సాయిబాబా ఆలయంకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం నుండి అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త నేమాని కృష్ణమూర్తి, ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బత్తుల సోమయ్య, ఎం.శ్రీనివాసరావు, పులి సత్తిబాబు, బత్తుల సూరన్న, మడగల బుజ్జి, కాసా వెంకట్, సుహర్చిన గంగాధర్, శ్రీ శివ సత్యనారా యణ తాపీ మేస్త్రి సంఘం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓను కలిసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఇటీవల మాడుగుల ఎంపిడిఓగా నూతన బాధ్యతలు చేపట్టిన కాశీప్రసాదరావును గురువారం ఎంపిపి తాళపురెడ్డి వెంకట రాజాజామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, జడ్పిటిసి కిముడు రమణమ్మ, ఎంపిటిసి పొలిమేర విజయలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు బమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దిలవీధి గ్రామంలో 150 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి సర్పంచ్ పి.కృష్ణవంశీ, వైస్ ఎంపిపి ఎస్.ఆనంద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ట్రైబల్ వెల్ఫేర్ అనుసంధానం ఆధ్వర్యంలో రూ.60లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కంకిపాటి సోములమ్మ, 9వ వార్డు మెంబర్ దేశెట్టి రాంబాబు, మండల కోకన్వీనర్ రమేష్, వైసిపి సీనియర్ నాయకులు కంకిపాటి శ్రీరాములు, పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

20న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జీకేవీధి : ఈ నెల 20న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహంచనున్నట్లు జీకేవీధి ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభమౌతుందని చెప్పారు. కావున ఈ సమావేశంకు ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ మెంబర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులపై సస్పెండ్ తొలగింపు

విశాలాంధ్ర - పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెల రాజబాబు (పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు), మజ్జూరి నారాయణ రావు (పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు)ల సస్పెండ్ ను తొలగిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చె న్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నా రంటూ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఫిర్యాదు మేరకు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరాలను గత ఏడాది ఏప్రిల్ 3న పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే ఎటువంటి కారణం లేకుండా తమను సస్పెండ్ చేశారంటూ వీరిద్దరూ పార్టీలోని కొంత వర్గాన్ని కూడగట్టుకుని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు.

ఇటీవల నారా లోకేష్ పాద యాత్ర చేసిన ప్పుడు కూడా ఎటు వంటి కారణం లేకుండా తమను సస్పె ండ్ చేశారంటూ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే తమ సస్పెండ్ ఎత్తి వేయాలంటూ పలు పర్యా యాలు మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు దృష్టికి తీసుకెళ్లారు. రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఇంచార్జిగా ఉన్న వంగలపూడి అనిత కూడా సస్పెండ్ నేతలను పార్టీలో కలపాలని గంటా శ్రీనివాస రావు దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం గంటా శ్రీనివాసరావు సమక్షంలో గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, మరి కొంతమంది అసమ్మతి నేతలతో వంగలపూడి అనిత స్వగృహం వద్ద చర్చలు జరిపారు. అందరూ కలిసి పనిచేయాలని చర్చల్లో నిర్వహించారు. అయితే సస్పెండ్ తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యేంత వరకు తాము పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనమని రాజబాబు, నారాయణ రావు తేల్చి చెప్పారు. దీంతో వీరిద్దరిపై ఉన్న సస్పెండ్ ను తొలగించాలంటూ వంగలపూడి అనిత పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు కోరారు. ఈ మేరకు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు ల సస్పెండ్ ను తొలగిస్తూ పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

మన్యంలో ఆగని శిశు మరణాలు

విశాలాంధ్ర - జిమాడుగుల : మా ఓట్లు కావాలి మా ప్రాణాలతో మీకు పనిలేదా,,,మన్యం లో ఆగని శిశు మరణాలు. ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణం..రూరల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిల్లో రాజన్ అన్నారు. మాడుగుల మండలం నూర్మతి పంచాయితి, వాకపల్లి గ్రామం, తల్లే లక్ష్మన్ రావు సత్యవతి దంపతులకు పుట్టిన 5 నెలల పసి కందు, ఈ రోజు మృతి చెందింది, గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు లేకపోవడం, కనీసం గ్రామాలలో ప్రజల ఆరోగ్యపరిస్థిస్తుల పై అరా తీసే నాదుడే కరువయ్యాడు,ప్రభుత్వం ఏర్పడి నాలుగునారేళ్లలో వందల సంఖ్య లో పసపిల్లలు మొదలుకొని,స్కూల్ విద్యార్థులు మొదలుకొని వందల సంఖ్య లో చనిపోయారు,,అన్నో ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు, నిలదీస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం కనిశాసం విచారణ జరిపి,మరణాల పట్ల బాధ్యత వహించి,పూర్వాపరాలను పరిశీలించి,,మరణాలు అరికట్టే ప్రయత్నాలు చేయకపోవడం విడ్డూరం,దీని బట్టి చూస్తే, ఆదివాసి బిడ్డల ప్రాణాలపై ఈ వైసీపీ ప్రభుత్వానికి, ఎంత, ప్రేమ, బాధ్యత ఉందో క్లుప్తంగా అర్థమౌతుంది, ఇన్ని ఘోరాలు జరుగుతున్న వైసీపీ నాయకులు ఎందుకు నోరుమెదప లేదని, జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తున్నాము,మైనింగ్, లిక్కరు, భూదందాలు, సంపాదన మీద పెట్టిన మీ కనుదృష్టి మా ఆదివాసి బిడ్డల ఆరోగ్యం మీద ఎందుకు పెట్టటం లేదు,,మా ప్రాణాలకు రక్షణ ఇవ్వని మీరు రేపు ట్లు కోసం యే మొహం పెట్టుకొని మా గ్రామాల్లో వస్తారు,ముందు ఈ సమస్యల పరిష్కారం చేసి ఓట్లు అడగటానికి రండి,, లేదంటే, ఓట్లు అడిగే నైతిక హక్కు మీకులేదు, మీ ప్రాణం ఎంత విలువైనదో..మీకు ఓటువేసి గెలిపించిన ప్రజల ప్రాణం అంతే విలువైనదనే సత్యాన్ని గ్రహించలేకపోవడం అంత మూర్ఖమని ఎద్దేవా చేశారు, కళ్ళ ముందు సాటి మనిషి ఆపదలో ఉన్నా పట్టించుకోని, ప్రభుత్వం, అధికారులు, మాకెందుకాని దుయ్యబట్టారు, వైద్య అధికారులు కానీ అధికారులు కానీ ఎవరికి సేవ చేయటానికి వచ్చారు,,కనీసం స్పందించరా,,,అని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన బ్రతుకుల తో చెలగాట మాడుతున్న మీకు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఆదివాసి బిడ్డల పక్షాన జనసేన అండగా నిలిచి పోరాడుతుందని, మీ నిరంకుశ పాలనను తోరలో నే గిరిజన, ప్రజలు ఎండ గడతరని అన్నారు,

సర్వీస్ బుక్‌లో ఏముంటాయంటే..

విశాలాంధ్ర - సింహాచలం : ఉద్యోగి నియామకపు తేదీ నుంచి రిటైర్‌మెంట్ తేదీ వరకు అతని ఉద్యోగానికి సంబంధించిన అన్ని వివరాలు, సంఘటనలు సర్వీసు రిజిష్టర్‌లో నమోదు చేస్తారు. ఉద్యోగి విధుల్లో చేరిన వెంటనే ఎస్ఆర్ తెరుస్తారు. ఏమేమి నమోదు చేస్తారంటే.. ఉద్యోగి సర్వీసు పుస్తకంలో పేరు, తండ్రి పేరు, చిరునామా ముందు పేజీలో ఉంటాయి. విద్యార్హతలు, మొదటి నియామకపు ఉత్తర్వులు, తేదీ, జీతం వివరాలు, ఇంక్రిమెంట్లు, పేఫిక్సేషన్లు, ప్రొబేషనరీ, డిక్లరేషన్, పాసైన టెస్టులు, సర్వీసులోని అంతరాయాలు, సస్పెన్షన్, క్యాజు వల్, సెలవేతర సెలవులు, రికవరీలు, నామినేషన్ వివరాలు నమోదు చేస్తారు. బదిలీలు, రిలీవ్ తేదీలు, కొత్తస్థానంలో చేరిన తేదీలు, సంబంధిత ఉత్తర్వులు ఉంటాయి. సర్వీస్ వెరిఫికేషన్.. ఉద్యోగి సంవత్సర కాలంలో సంతృప్తికరంగా పనిచేశారని తెలుపుతూ పైఅధికారి సర్వీస్ వెరిఫికేషన్ చేస్తారు. ఉన్నతాధికారితో ప్రవర్తిం చిన తీరుపై రిమార్కులను నమోదు చేస్తారు. రిటైర్మెంట్, పెన్షన్ వివరాలు, సంపాదిత సెల వుల (ఈఎల్‌లు) అకౌంట్లు, మెడికల్ లీవ్‌ల అకౌంట్లు, హాఫ్ పే లీవ్ అకౌంట్ల వివరాలుంటాయి.

ఒరిజినల్ ఎస్ఆర్ పోతే : సహజంగా కొందరు ఉద్యోగులు తమవద్ద డూప్లికేట్ ఎస్ఆర్ ఏర్పాటు చేసుకుంటారు. అలా ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉంది. వాటిల్లో అన్ని నమోదులపై కార్యాలయ అధిపతితో ధ్రువీకరణ పొందవచ్చు. ఒరిజినల్ ఎస్ఆర్ పోయినపుడు ఈ డూప్లికేట్ ఎస్ఆర్‌లోని నమోదుల ఆధారంగా తాజా ఎస్ఆర్‌ను పొందవచ్చు. ఈ మేరకు 1964 జూన్ 22న జీఏడీ 216 జీఓ జారీ చేసింది. అయితే చాలా మందికి డూప్లికేట్ ఎస్ఆర్ నిర్వహణ చేసేంత ఓపిక ఉండదు. ఒరిజినల్‌లో నమోదులు చేయించు కునేందుకు బద్ధకిస్తుం టారు. అలాంటి వారి పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరమే. ఒకవేళ డూప్లికేట్ ఉన్నా మంచి వివరాలు నమోదు చేయించుకునేందుకు ఆసక్తి చూపి శిక్షలు, ఇతర అంతరాయాలను నమోదు చేయించుకుంటారనే నమ్మకం లేదు. శిక్షల నమోదును ? ఉద్యోగులకు సంబంధించిన డాక్యుమెంట్లను చూపి కొత్త సర్వీసు బుక్‌ను ప్రారంభించు కోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పలు సమస్యలు, సవాళ్లు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు. తనకు అనుకూలమైన వివరాలను చెప్పవచ్చునేమో కానీ శిక్షలు, సస్పెన్షన్‌లు, ఇతర వివరాలను వెల్లడిం చకపోతే ఎలాగనేది తెలియని పరిస్థితి. సస్పెన్షన్‌కు గురైన వివరాలు, ఇంక్రిమెంట్లు నిలుపుదల చేసిన వివరాలు, ఇతర హెచ్చరికలు, శిక్ష విధించిన వివరాలను ఉద్యోగి గోప్యంగా ఉంచి, సంబంధిత డాక్యుమెంట్లను వెల్లడించకపోతే అవి కొత్తపుస్తకంలో నమోదయ్యే అవకాశం లేకుండా పోతుంది. జిల్లా కార్యాలయంలో ఉంటాయా అంటే ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం పూర్తిగా కాలిపోయింది. కొన్ని కాగి తాలు లభ్యమైనా అవి ఎవరివి, ఎప్పుడు, ఎక్కడ, ఏమిటీ అని విశ్లేషించే పరిస్థితులుంటాయా అన్న అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

సుప్రీం తీర్పు మోడీ ప్రభుత్వానికి చెంప దెబ్బ

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా

విశాలాంధ్ర - పెందుర్తి : సుప్రీం కోర్టులో అత్యున్నత 5గురు సభ్యులు ధర్మాసనం చారి త్రాత్మక తీర్పును ఇచ్చిందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా పేర్కొన్నారు. బీజేపీ ప్రభు త్వం తీసుకున్న రాజకీయ పార్టీల ఎలక్ట్రోల్ బాండ్స్ నిర్ణ యం తప్పు అని స్పష్టం చేయడం మోడీ ప్రభుత్వానికి చెంప దెబ్బ లాంటిదని అన్నారు. ఈ బాండ్స్ ద్వారా ప్రభుత్వంలో పార్టీలకు క్విడ్ ప్రో ద్వారా విరాళాలు సేకరించి నట్లుగానే భావించిందన్నారు. ఈ తీర్పు మిస్టర్ క్లీన్ ప్రైమ్ మినిస్టర్‌గా చెప్పుకొనే మోడీకి మింగుడు పడదని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం ఇలాంటి తప్పుడు చట్టాలతో డబ్బు సంపాదించి దేశంలో ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూలగొడుతుందని ఆరోపించారు ఈ బాండ్స్ ద్వారా వచ్చిన డబ్బులు ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ డిమాండ్ చేశారు.

గిరిజన యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ

విశాలాంధ్ర - చింతూరు : రహదారి భద్రత మాసో త్స వాల్లో భాగంగా, రవాణా శాఖ అధికారులు, చింతూరు పోలీసులు, సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా గిరిజన యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మో వెహికల్ ఇన్స్పెక్టర్ పులి ఆనంద్ రావు మాట్లాడుతూ యువకులందరూ డ్రైవింగ్ చేసేట ప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్టు అలాగే లైసెన్స్ కలిగి ఉండి రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ మిగతా రహదారిపై ప్రయాణించే వాహనాలు కానీ ప్రయాణి కులకు కానీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెలగాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పి దివాకర్, సిఐ గజేంద్ర కుమార్ ఎస్ఐ దుంపల.శ్రీనివాస్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు.. వైకాపా ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర - చింతపల్లి : జీపు ప్రమాద మృతుల, గాయపడ్డ కుటుంబాలు అధైర్య పడవద్దని... వైకాపా ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా ఉంటుందని కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం అన్నారు. సోమవారం అన్నవరం వారపు సంత నుంచి తిరుగు ప్రయాణంలో జీపు బోల్తా పడిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మెరికల గ్రామానికి చెందిన జర్త చిన్నమ్మి, వంతల అప్పారావు ల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను ఓదార్చిన సింహాచలం ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీపు ప్రమాదం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుడుము సారి పంచాయతీకి చెందిన పార్టీ నాయకులు, గ్రామస్తులు, చిన్నమ్మి, అప్పారావు కుటుంబ సభ్యులు ఉన్నారు

బియ్యం పంపిణీ వేగవంతం చేయండి

విశాలాంధ్ర - చింతూరు : బియ్యం పంపిణీ వేగవంతం చేయాలనీ ప్రతినెల 15వ తేదీలోగా ప్రజా పంపిణీ బియ్యాన్ని పంపిణీ చేయాలని డీలర్లకు చింతూరు తాసిల్దార్ నజీ ముల్లాషా సూచించారు. గురువారం డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ నుంచి ప్రతి వస్తువు తీసుకున్న తర్వాతే తంబ్ వేయాలని డీలర్లకు సూచన చేశారు. ఎటువంటి అవకతవలకు పాల్పడ రాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.దేవయ్య, సీనియర్ అసిస్టెంట్ పండా రామకృష్ణ, మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు, ఆర్థిక బకాయిల విడుదలకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కోటవురట్ల : ప్రభుత్వ ఉద్యోగులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో భాగంగా సిపిఎస్ రద్దు ఆర్థిక బకాయిలు విడుదలకు కృషి చేయాలని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు జై.నర్సింగరావు, జెవి.ప్రసాద్, ఎన్.వి లోవరాజులు పాయకరావుపేట వైసిపి సమన్వయకర్త కంబాల జోగులను కోరారు. గురువారం కోటవురట్ల వచ్చిన ఆయన ను యుటిఎఫ్ ప్రతినిధులు కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు, సిపిఎస్ రద్దు, అప్రెంటిస్ విధానాన్ని రద్దు వంటి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని కంబాల జోకులు హామీ ఇచ్చారు.

రాజవొమ్మంగిలో 22 మంది ఘర్ వాపసి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజ వొమ్మంగి స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గురువారం క్రిస్టియన్ మతానికి చెందిన 22 మంది హిందు మతం స్వీకరించారు, విశ్వహిందూ పరిషత్ ఉత్తారాంధ్ర ధర్మ ప్రచార విభాగం వారి ఆధ్వ ర్యంలో ఈ ఘర్ వాపసి కార్యక్రమం చేపట్టినట్టు జాతీయ సహా కార్యదర్శి గుమ్మల సత్యనారాయణ తెలిపారు. వీరు రాజవొమ్మంగి మండలం తాళ్లపాలెం, అమ్మిరేఖుల, అడ్డతీగల మండలం పాపంపేట గ్రామాలకు చెందినవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చెందిన పి.సత్య నారాయణ, సిహెచ్ సత్యనారాయణ, స్థానిక ధర్మ ప్రచారకర్త బివిఎస్ఎస్ గుప్త, మండల ప్రచారకర్త బిడజాన రామారావు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ కాలేజీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - పెందుర్తి : అభిరుచి, సామాజిక దృక్పథం, ఆర్థిక నేపథ్యం ఆధా రంగా అభ్యర్థులను ఎంపిక చేసిన నాయుడుతోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆసు పత్రి యాజమాన్యం మూడేళ్ల బీఎస్సీ (ఆప్టోమెట్రీ) కోర్సును విజయవంతంగా అందించింది. ఆస్పత్రిలో ఇంటర్న్‌షిప్ తర్వాత కార్పొరేట్ విజన్లో భాగంగా సొంతంగా నిలబడేందుకు పర్మినెంట్ ఉద్యోగాల్లో వారిని నియమించుకుంది. సమాజానికి సేవ చేయడానికి, వారి జీవన నాణ్యతను పెంచడానికి ఆసుపత్రి నిబద్ధతను ఇది సూచించింది. ఈ సందర్భంగా జీఎం (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్) కె.రాధా కృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవన నాణ్యతను పెంపొందించడానికి, సమాజానికి సేవ చేయడానికి మరిన్ని అవకాశాలను అందించడానికి జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడానికి శంకర్ ఫౌండేషన్ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న ఆప్టోమెట్రీలో డిగ్రీ/ డిప్లొమా కోర్సులను వివరిస్తూ విద్యార్థులు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని, ఆసుపత్రిలో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కే. బంగారాజు, కే వినోద్ కుమార్, అలేఖ్య, మౌనిక, దుర్గా స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ పాల్గొన్నారు.

ఆక్రమణకు గురౌతున్న రైవాడ కాలువ



విశాలాంధ్ర - పెందుర్తి : నరవ రైవాడ తాగునీటి జలాశయం నుండి విశాఖ స్టీల్ ప్లాంట్ కు నీటిని తరలించే కాలువ భూములను వైసిపి నాయకులు ఆక్రమించు కుంటు న్నారని జనసేన సీనియర్ నాయకుడు గళ్లా శ్రీనివాసరావు ఆరోపించారు. గురు వారం ఆయన మాట్లా డుతూ వైసిపి నాయకుల ఆక్రమణలకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని విమ ర్శించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విలువైప ప్రభుత్వభూములను కాపాడాలని కోరారు.

మహిళా పక్షపాతి జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర - కోటవురట్ల : మహి ళలను అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో వారి పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా వారి హృదయాల్లో స్థిర మైన స్థానం సంపాదించుకున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కంబాల జోకులు అన్నారు. గురు వారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా అక్క చెల్లెమ్మలకు చెల్లించవలసిన రుణమాఫీని నాలుగు విడతల్లో పూర్తి చేసి వారి హృదయాల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. అన్ని వర్గాల్లో ఉన్న పేదవారిని ధనవంతులుగా చేయాలని లక్ష్యంతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ జగన్మో హన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. నాడు నేడు, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్న చేయూత, జగనన్న విద్యా దీవెన, వైయస్సార్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రతి పేదవాడిని ఆదుకోవడం జరిగిందన్నారు.

మండలానికి నాలుగో విడతగా 9,77,40000 కోట్ల రూపాయలు రుణమాఫీ మహిళల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో మళ్లీ మీ ఓటుని జగన్మోహన్ రెడ్డికి వేసి ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చెక్కును అందజేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్య నారాయణ రాజు, ఎంపీపీ అప్పల నాయుడు, వైస్ ఎంపీపీ దత్తుడు బాబురాజు, జెడ్పీటీసి ఉమాదేవి, ఎంపీడీవో కాశీ విశ్వనాథ రావు, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కిలాడి శ్రీనివాసరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

16న మోటార్ బంద్‌ను జయప్రదం చేయండి : అఖిలపక్షం

విశాలాంధ్ర - మధురవాడ : ఆటో రిక్షా,ఇతర ప్రైవేట్ వాహన యజ మానులు, డ్రైవర్లు ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుపుతున్న గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెల తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాల మార్పు ను నిరసిస్తూ మోటార్ బంద్ నిర్వహించ నున్నట్లు విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు పి.రాజ్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా వాంబేకాలనిలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గా విఘ్నేశ్వర మొగధరమ్మ ఆటో సంఘం, సిఐటియు సంయుక్తంగా గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే ప్రమాదకరమైన చట్టాలను చేసి ఆట , ఇతర వాహన కార్మికులను తమ వృత్తులకు దూరం చేస్తుందని,ఐపిసి సెక్షన్ 106 లో(1)(2) ప్రకారం రెండేళ్ల శిక్షను పది సంవత్సరాలకు పెంచిందని తెలియజేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న జరిగే ఆటో బందులు ఆటో కార్మికులతో పాటు ఇతర ప్రైవేటు వాహన కార్మికులు పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ బందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాము, అప్పారావు, నాగేశ్వర్ , బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.2.25 కోట్లతో 1589 మంది దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవిరళ కృషి చేస్తున్నాయని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల పేర్కొన్నారు. ఎ.డి.ఐ.పి. (అసిస్టెన్స్ టు డిజెబుల్డు పర్సన్స్ ఫర్ పర్చేజ్ /ఫిట్టింగ్ ఆఫ్ ఎయిడ్స్/ అప్లియెన్స్) పథకం కింద గురువారం విశాఖపట్టణంలోని కైలాసపురం డీఎల్బీ గ్రౌండ్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శిబిర్ పేరుతో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారావు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఎండీ కుమార్ రాజా, జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలోని దివ్యాంగులకు అందజేశారు. రూ.2.25 కోట్లతో 2,925 పరికరాలను అలింకో సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయగా 1,589 మంది దివ్యాంగులు అధికారుల చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎండీ కుమార్ రాజా, అలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింఘ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ విశాఖపట్టణం జిల్లా ఏడీ మాధవి, విజయనగరం జిల్లా ఏడీ జగదీష్, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం జడ్డంగి నుండి చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి గ్రామం వరకు సుమారు 2కోట్లు 60లక్షలు వ్యయంతో 6.3 కిలోమీటర్లు రోడ్డు పనులకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శంకుస్థాపన చేసారు, అనంతరం చిన్నయ్యపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన గృహలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పేదల సంక్షేమం కొరకు ఎంతో కృషి చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మన ఓటు జగనన్నకు వేసి మరోసారి సీఎం చెద్దామన్నారు, ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు,ఇప్పటివరకు జగన్ ప్రభుత్వం మన్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరించారు,ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు,సచివాలయం కన్వీనర్లు గృహ స్థారధులు, వైస్ సర్పంచులు,వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

సీహెచ్ డబ్ల్యులను ఆశలుగా మార్పు చేయాలి

కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల రెండోవ రోజు కొనసాగిన దీక్ష

విశాలాంధ్ర - పాడేరు : సిహెచ్ డబ్ల్యు లను ఆశలుగా మార్పు చేయాలని, సిఐటియు అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్ రావు అన్నారు. న్యాయమైన డిమాండ్లతో పాడేరు ఐటిడి ఎదుట కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష రెండో రోజు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫారం, సెల్ఫోన్, మెడికల్ కిట్టు, ఇవ్వాలని,సిహెచ్ డబ్ల్యా లకు ఆశ ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎస్ గంగరాజు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆశా జిల్లా ప్రధాన కార్యదర్శి వై మంగమ్మ, అధ్యక్షులు పి.దాసమ్మ జిల్లా కమిటీ సభ్యులు పార్వతమ్మ కాంతమ్మ మోదకొండ, బేబీ రాణి, పద్మ, శేషులతో పాటు పాడేరు, హుకుంపేట, చింతపల్లి, గూడెం, కొయ్యూరు మండలాల నుండి పాల్గొన్నారు.

ఏజెన్సీ పోస్టులను స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలి

విశాలాంధ్ర - పెదబయలు : గిరిజన ప్రాంతంలో ఉన్న అన్ని పోస్టులను స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ చేశారు గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో రామారావు దొర మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీ నోటిఫికేషన్‌లో షెడ్యూల్ ప్రాంతా ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు జీవో నెంబర్ 3 రద్దు సాకుగా చూపించి పాలక పక్షం ఆదివాసులకు తీరని అన్యాయం చేస్తుందని, రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్డ్ నియమాలను అనుసరించి ఏజెన్సీ పోస్టులను స్థానిక ఆదివాసితో భర్తీ చేసేలా నోటిఫికేషన్ లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి విశాఖ ఏజెన్సీలో 87 పోస్టులకు గాను రోస్టర్ లో ఎస్టీలకు కేవలం 5 పోస్టులు మాత్రమే దక్కుతుందని, ఏజెన్సీలో బయటి వారికి ఉద్యోగాలు కట్టబెట్టడం రాజ్యాంగ విరుద్ధామని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా ఆదివాసి జేఏసీ ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తే నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పక్షలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు

కొత్తపల్లి గీత నకిలీ గిరిజనురాలు

విశాలాంధ్ర - పాడేరు : బీజేపీ మహిళా నేత, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ఎస్టీ గిరిజనురాలు కాదని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆరోపించారు. గురువారం పాడేరు మండలం కుమ్మరిపుట్టు ఆమె నివాస గృహమందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాటా డుతూ బీజేపీ మహిళా నేత కొత్తపల్లి గీత ఇప్పుడు బీజేపీ తరపున అరకు పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీకి దిగుతామని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. దీనిని తామంతా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. నిజమైన గిరిజనులకు కాకుండా నకిలీ గిరిజనులకు సీట్లు కేటాయించి, నిజమైన గిరిజనులకు అన్యాయంచేయవద్దని హితవు పలికారు. ఈ విషయంపై బిజెపి పెద్దలు పురందేశ్వరికి లేఖలు రాస్తామని ఆమె పేర్కొన్నారు. ఒకే కుటుంబంలో ఒకరు ఎస్టీ మరొకరు ఎస్సీ ఎలా అవుతారని అన్నారు. ఈ విషయాన్ని గిరిజన మేధావులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

తురకలపూడి పరిధిలో టాస్క్ ఫోర్స్ వాలిడేషన్ టీం పర్యటన

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలో తురకలపూడి పరిధిలో గురువారం నేషనల్ టాస్క్ ఫోర్స్ వాలిడేషన్ టీం పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా చింతపాక మరియు పెదపూడి గ్రామ పంచాయతీల పరిధిలో బాలింతలకు, గర్భిణీలకు, విద్యార్థులకు సచివాలయ ఆన్లైన్ క్రాస్ చెకింగ్ ద్వారా రక్తహీనత ఉన్నటువంటి విద్యార్థులను గుర్తించి వారికి బ్లడ్ పర్సంటేజీ పరీక్షలు నిర్వహించారు సీతయ్యపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 30 మందికి మండల పరిషత్ స్కూల్లో ఇద్దరు విద్యార్థులకు బ్లడ్ పర్సంటేజ్ పరీక్ష నిర్వహించి రక్తహీనత లేదని తెలియజేశారు. డాక్టర్ లూసి మాట్లాడుతూ పిల్లల్లో పౌష్టికాహార లోపంతో ఏర్పడుతున్న రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు